# నవంబర్, 2016 - ఆయిల్ పామ్ సాగు పై సూచనలు

---

- ❖ ఆయిల్ పాం తోటల్లో కలుపు మొక్కలను ఎప్పటికప్పుడుతొలగిస్తూ ఉండాలి. కలుపు మొక్కలు లేత దశలో ఉన్నప్పుడు, వాటి నివారణకు గ్లైఫోసేట్ 1 .5 మి. లీ (ఎకరాకు 300 మి. లీ) చొప్పున ఒక లీటరు నీటిలో కలిపి కలుపు మొక్కలపై పడేటట్లు పిచికారి చేయాలి.

- ❖ ఆయిల్ పామ్ లో సంచి పురుగులు ఆకుల క్రింద వేలాడుతూ ఉంటాయి ఈ పురుగులు ఆకులను తినేస్తాయి. వీటి నివారణకు పురుగు సోకిన ఆకులను మరియు ఎండు ఆకులను కోసి తగులబెట్టాలి మరియు 10 మిల్లిలీటర్ల మోనోక్రోటోఫాస్ మందును 10 మిల్లిలీటర్ల నీటితో కలిపి వేరు ద్వారా ఎక్కించాలి.

- ❖ ఆయిల్ పాం మొక్కలలో ఆకు తినే గొంగళి పురుగు ఎక్కువగా కింది వైపు ఆకులను నష్టపరుస్తుంది. దీనిని నివారించటానికి మోనోక్రోటోఫాస్ 10 మి.లీ. ను 10 మి.లీ. నీటిలో కలిపి వేరు ద్వారా ఎక్కించాలి . 2 మి.లీ. మలాథియన్ / క్వినాల్ఫాస్ ని ఒక లీటరు నీటిలో కలిపి చెట్టు మొదలు చుట్టూ పాదులో పిచికారి చేయాలి.

- ❖ లేత ఆయిల్ పాం తోటల్లో మొవ్వ కుళ్ళు తెగులు ముందస్తు నివారణకు 0.1 శాతం కార్బండిజం ద్రావణాన్ని మొక్క మొవ్వలో వర్షాకాలం ముందు మరియు తర్వాత పోయాలి.

- ❖ ఆయిల్ పామ్ లో గెల కుళ్ళు తెగులును అరికట్టడానికి గెలలను కోసిన తరువాత మరియు వర్షాకాలం ముందు తెగులు సోకిన, పూర్తిగా నిండని, ఎండిపోయిన గెలలను, పూల గుత్తులను మరియు ఇతర వ్యర్థ పదార్థాలను పూర్తిగా చెట్ల నుంచి తొలగించాలి. ఒక గ్రాము కార్బండిజంను ఒక లీటరు నీటిలో కలిపి వర్షాకాలం ముందు మరియు తర్వాత ఆకుల మొదలు భాగంలో మరియు గెలలను పూర్తిగా తడపాలి.